


# కన్నులకు హెచ్చరిక

అది జీవితంలో ప్రథమ సోపానం. ఎడారి లాంటి జీవితంలో వానజల్లు లాంటిది. కాకపోతే ఆఖరిబెంచీలో కూర్చుని కునికిపడే వాళ్ళకు లిటరరీ కాంపిటీషన్లో ఫస్టు ప్రైజు! పోనీ ఏదో పొరపాట్లు జరుగుతాయి అనుకొందాం, మరి ఆ ముందుబెంచీలో కూర్చునే అందాల భరిణ ఓరగా చూసి మీననేత్రాలు రెపరెప లాడించటం పక్కవీధి తాటికాయ పడ్డట్టు! కుర్రకారుల మనస్సులు కళ్ళాలు లేకుండా పరిగెత్తాయి. లేకపోతే కుంభకర్ణాది పేర్లతో సంబోధించబడే నేను హఠాత్తుగా అందానికి [illegible] కాదు. అలా అంటే చిప్ప పేల్చుతామంటున్నారు వెధవలు. అందరి సమక్షంలోను మీనాక్షి కటాక్షవీక్షణాలు వేసి నన్ను ఊర్ధ్వలోకంలోకి విసిరివేసింది.

"ఒరేయ్, ఆ బలవ జడసవార్నాలను, వాళ్ల కుక్క పిల్లనికూడా అలాగే ఆదరాభిమానాలతో చూస్తుంది" అంటే ఏమి చెప్పేనా? ఏమిటి ధైర్యం

చుట్ట నెమ్మదిగా చుట్టుకొంటూ, "పంతులూ, మీ నాన్నగారి పేరు చెప్పలేదు" అన్నాడు.

"మీరు అడగలేదు" అన్నాను.

బలుడు కళ్ళు జ్యోతుల్లా వెలిగాయి. "సరేలే, ఇప్పుడడిగాను" అన్నాడు.

"సుబ్బారావుగారు. లాయరు" అన్నాను.

బలుడు ఒక్కసారి నఖశిఖపర్యంతం చూశాడు. తరవాత చిరునవ్వు నవ్వి, "ఇలా రా, పంతులూ, ఇక్కడ తూంమీద కూర్చుందాం" అన్నాడు.

"లేదండి. నాకు పని ఉంది" అన్నాను చిరుకుగా.

"రాక రాక మా ఊరు వచ్చావు. కాసేపు కూర్చో" అని తూమువైపు దారి తీశాడు. నేను మౌనంగా అనుసరించి తూంమీద చతికిలపడ్డాను. అంతలో మందాకిని బిందె చంకన పెట్టుకుని కనిపించింది. పక్కన భల్లూకంమీద కోపం వచ్చింది. వీడు లేకుంటే ఎంత బాగుండును! భల్లూకం చుట్టలు చుట్టుకునే వ్యాపకంలో ఉన్నాడు. నేను మందాకిని వైపు దృష్టి సారించి కనులారా చూశాను. మందాకిని తారలా మెరిసి ముందునుండి వెళ్ళింది. బలుడు ఇంకా చుట్టలి వ్యాపకంలోనే ఉన్నాడు.

"ఆ అమ్మాయి మాలతి. కుటుంబరావుగారి అమ్మాయి. ఇంటరు చదువుతూంది. ఈ ఊళ్ళో కంతటికి అందమయింది, పంతులూ" అన్నాడు.

నేను దొంగలా చూశాను బలుడివంక. బలుడు పకపకా నవ్వాడు. మీసాల్లోంచి పళ్ళు తెల్లగా కనిపించాయి.

"ఇదిగో, పంతులూ, గాభరాపడకు. నీ లాగే నేనూ సామాజిక అభివృద్ధిమీద వ్యాసాలు వ్రాశాను. ఇంతకీ అమ్మాయి ఎలా ఉంది?" అన్నాడు.

కొంచెం ధైర్యం వచ్చింది. బలుడి మీసాలను మరిచిపోయి "అప్సరస" అన్నాను.

"భేష్, పెళ్లి చేయించమంటావేమిటి? అంతా మన చేతిలో పని."

నేను బలుడి ముఖంలోకి సంభ్రమాశ్చర్యాలతో చూసి, తరవాత మనస్సులో మధురభావాలకు మధురంగా నవ్వాను.

"సరే, తతిమా విషయాలు నాకు వదిలేయి. నేను చూసుకుంటాను. పెళ్లిళ్ళు చేయటం మనకు కొట్టిన పిండి" అన్నాడు.

ఆ క్షణంలో బలుడు దేవుడులా కనిపించాడు. కోరమీసాలు బంగారు కిరణాల్లా కనిపించాయి.

"సరే, రేపే మంచిది. మీ నాన్నగారితో మాట్లాడతాను" అని భూమి దద్దరిల్లేలాగా విక్రమించాడు బలుడు.

మరునాడు సాయంత్రం వాయువేగంతో ఇంటికి వెళుతున్న నన్ను బలుడు ఆపాడు, "పంతులూ, ఇట్లా రా. హోటల్లో కూర్చుని మాట్లాడుకుందాం" అని హోటల్లోకి దారి తీశాడు. ఇద్దరం కుర్చీల్లో చతికిలపడ్డాం. బలుడు ఫలహారం ఆర్డరిచ్చాడు. పర్యవసానం ఏమిటో తెలుసుకోవాలని అనుకుంటున్న నన్ను బలుడు సస్పెన్సులో పెట్టి ఆనందిస్తున్నాడు. జేబులోంచి మిల్లుగొట్టంలాంటి చుట్ట బయటకు తీసి, "పని అయిపోయింది. పంతులూ, ముహూర్తాలు ఎల్లుండి పెట్టుకుంటాం" అన్నాడు.

నేను సంభ్రమాశ్చర్యాలతో కూర్చుండిపోయాను. అంత తరవాత "మీ మేలు ఎన్నటికీ మరువను. అంత త్వరగా మా వాళ్ళు ఒప్పుకుంటారని అనుకోలేదు."

"నీవు మాలతిచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్టు నిన్ననే మీ నాన్నగారికి ఒక క్లయింటు ద్వారా కబురు పంపాను. ఇవాళ తతిమ్మా విషయాలు నేను చెప్పాను. మీ అమ్మగారుకూడా వెంటనే ఒప్పుకున్నారు. ఈమధ్య ఏదోగా ఉన్నావుట నువ్వు. వెంటనే వెళ్లి వాళ్ళ పిల్లను చూసుకోవటం, ఒప్పేసుకోవటం అయిపోయాయి."

నన్ను రోమియోగా సృష్టించినందుకు బలుడి మీద కోపం వచ్చింది. తిరిగి "మరి వాళ్లవాళ్ళు నన్ను చూడనైనా లేదు. ఎలా ఒప్పుకున్నారు" అన్నాను.

"పెళ్లికూతురు నువ్వు ముళ్లపొదలమీద కూర్చున్నప్పుడు చూసిందిట. మాలతి మా అమ్మాయి" అన్నాడు బలుడు చుట్ట వెలిగిస్తూ.

నేను భల్లూకం వంక కనులార్పకుండా చూస్తూ ఉండిపోయాను. ★

# వారఫలాలు

## 9-7-69 నుండి 15-7-69 వరకు

### మేషం (అశ్వి.. భర.. కృత్తి. 1పా.)

ఆర్థికంగా మంచికాలం. రక్త బంధువులతో సన్నిహితత్వం ఉంటుంది. ముఖ్యమైన ప్రయాణం చేస్తారు. ముఖ్య సమస్యల పరిష్కారం విషయంలో అటూ ఇటూ మొగ్గుతూంటారు. చదువుసంధ్యలు బాగా సాగగలవు. దూరబంధువు సహాయం చేస్తాడు. వివాహ ప్రయత్నముంటే కొనసాగుతుంది. పిల్లలు వృద్ధిలోకి వస్తారు. గురుస్థితి అనారోగ్య కారణం కావచ్చు. ఉద్యోగ వృత్తులలో బాగుంటుంది. వ్యాపారస్థులకు లాభకాలం. విదేశ వర్తకంలో బాగా గడిస్తారు. 9, 10, 12, 13, 14 తేదీలు మంచి రోజులు.

### వృషభం

(కృత్తి. 2, 3,4 పా.. రోహి.. మృగ. 1, 2 పా.)

మీ రాశ్యధిపతి శుక్రుని స్వస్థానస్థితి, గురుదృష్టి — ఇవన్నీ బహుజనాభిమానాన్ని కల్పిస్తాయి. స్వతంత్ర భావాలను పెంపొందిస్తాయి. మొదట ఖర్చులెక్కువ. అయినా బుధచారం ఆదాయాన్నిస్తుంది. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. పిల్లలలో ఒకరు పైకి వస్తారు. పెద్దలతో విభేదాలు కూడవు. ముఖ్య కార్యసిద్ధి, తద్వారా సంఘంలో ప్రాముఖ్యం లభిస్తుంది. అందమైన వస్తువులకోసం డబ్బు వెచ్చిస్తారు. ఉదరవ్యాధి ఏదైనా ఉంటే ప్రకోపిస్తుంది. ఉద్యోగంలో ఉన్నతి రాకున్నా వారం గడచినకొలది మీ పై అధికారి అభిమానం సంపాదిస్తారు. వ్యాపారస్థులకు లాభకాలం. 10, 13, 14 తేదీలు మంచి రోజులు.

### మిథునం

(మృగ. 3,4 పా.. ఆరు.. పున. 1,2,3 పా.)

రాశినాథుని స్వరాశిస్థితి ధైర్య సాహసాలనిచ్చి క్రియాశీలిని చేస్తాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు పెరుగగలవు. ప్రయాణ సూచన ఉన్నది. ఆర్థికంగా కావలసిన న్యాయం లభిస్తుంది. మీ రాశిపై క్రూర వీక్షణం పాత అప్పులు తీర్చడంలో ఇబ్బంది ఏర్పరచవచ్చు. పిల్లలకై ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుంది. కుటుంబ సౌఖ్యం కలదు. ఉద్యోగంలో వాంఛాసిద్ధికి అవకాశం ఉంది. సంచారంతో ఆరోగ్యం చెడవచ్చు. వ్యాపారస్థులకు మంచి లాభకాలం. భాగస్థులను చేర్చుకొనడంలో జాగ్రత్త అవసరం. 10, 12, 13, 14 తేదీలు మంచి రోజులు.

### కర్కాటకం (పున. 4 పా.. పుష్య.. ఆశ్లే.)

చింతలూ చికాకులూ ఎక్కువ. వృత్తి ఉద్యోగాలలో, డబ్బు విషయంలో కూడా ఖర్చులు అపరిమితం. మనశ్శాంతి లోపిస్తుంది. సోదరులు కొంత హాయినిస్తారు. భార్య (భర్త) ఆరోగ్యం అంత బాగుండదు. పిల్లల స్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ప్రయాణ సూచన ఉన్నది. వివాహ ప్రయత్నాలకు మంచి సమయం. వెంటనే ఉద్యోగంలో మీ వాంఛ పూర్తి కాకపోవచ్చు. పిల్లలు లేనివారికి సంతాన సూచన కనవస్తుంది. వ్యాపారస్థులకు మంచి సమయం. 9, 10, 13, 14 తేదీలు మంచి రోజులు.

### సింహం (మఖ.. పూ. ఫ.. ఉ. ఫ. 1 పా.)

అన్నిటా జయప్రదమైన కాలం. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. అవసరానికి ఆదుకుంటారు. వ్యజనంలో పలుకుబడి పెరుగుతుంది. శుక్రస్వక్షేత్ర స్థితి, గురుదృష్టి సాంఘికంగా మిమ్ములను పైకి తెస్తుంది. బలగాన్ని పెంచుతుంది. దొంగ నేస్తులను దరికి రానియ్యకండి. కుటుంబసౌఖ్యం ఉంది. యజమాని ఆదరం లభిస్తుంది. చట్టా వ్యాపారంలో వర్తకులు లాభాలు గడిస్తారు. 10, 12, 13, 14 తేదీలు మంచి రోజులు.

### కన్య

(ఉ. ఫ. 2, 3, 4 పా.. హస్త.. చిత్త 1, 2పా.)

వృత్తి ఉద్యోగాలలో ఉన్నతి, లేదా మార్పు లప్పి